నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

సోమవారం 30 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 30, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12

# నర్సాపూర్‌లో మరోసారి గులాబీ జెండా ఎగరాలి

- సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం
- కార్యకర్తలకు అండగా ఉంటాం
- ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని మెదక్ ఎంపీ చేసే బాధ్యత నాది
- రైతుబంధు నిలిపేయాలని ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు
- నర్సాపూర్ ఎన్నికల శంఖారావం సభలో ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు

{ మనందరిదీ బీఆర్‌ఎస్ కుటుంబం }







4

కాంగ్రెస్ వస్తే రైతన్నలను అణగదొక్కడం ఖాయం

నర్సాపూర్ నియోజకవర్గంలో మరోసారి గులాబీజెండా ఎగరాలని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. ఆదివారం నర్సాపూర్‌లోని చాముండేశ్వరి గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ఎన్నికల శంఖారావాన్ని పూరించి మాట్లాడుతూ.. నర్సాపూర్ పార్టీ కార్యకర్తలు టికెట్ విషయంలో గొప్ప స్ఫూర్తిని చాటారని, అధిష్టానం సునీతాలక్ష్మారెడ్డికి టికెట్ ప్రకటించగా, పార్టీ నిర్ణయానికి కట్టుబడి మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సునీతాలక్ష్మారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిపై బాధ్యత పెట్టారన్నారు. మెదక్ ఎంపీగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని గెలిపించే బాధ్యత తాను తీసుకుంటున్నానని హామీ ఇచ్చారు. మనందరిదీ బీఆర్‌ఎస్ కుటుంబమని, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

– నర్సాపూర్/శివ్వంపేట, అక్టోబర్ 29

నిపుణ III

నారాయణఖేడ్ పట్టణం వ్యూ

# నిధుల వరదతో వెనుకబాటు పరారు

## ₹2948 కోట్లతో 'ఖేడ్' నియోజకవర్గ అభివృద్ధి

- తొమ్మిదేండ్లలో అన్నిరంగాల్లో అద్భుత పురోగతి
- సింహభాగం నిధులు సాగునీటి కల్పనకు కేటాయింపు
- తరతరాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం
- మారిన రూపురేఖలు.. దశాదిశ చూపిన సీఎం కేసీఆర్
- నేడు నారాయణఖేడ్‌లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ
- సభకు ఏర్పాట్లు పూర్తి.. 450మంది పోలీసులతో బందోబస్తు
- 50 వేల మంది ప్రజలు హాజరయ్యే అవకాశం
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి
- గులాబీమయంగా మారిన నారాయణఖేడ్

# గ్రామగ్రామాన మహిళా భవనం నిర్మిస్తా

- అభివృద్ధిని చూసి ఆదరించండి
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా
- బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- బచ్చన్నపేట మండలంలో పల్లా ఇంటింటి ప్రచారం

7



బచ్చన్నపేట మండలం కొన్నెలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# సబ్బండవర్గాల సంక్షేమమే ధ్యేయం

3

- కార్మికులు, కర్షకుల జీవితాల్లో మార్పులు
- అబద్ధాల కాంగ్రెస్‌కు ఓటేస్తే కరువుకు స్వాగతం పలికినట్లే
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే
- మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి
- హుస్నాబాద్‌లో మూడోసారి గులాబీ జెండా ఎగరవేయాలి
- భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ గౌరవాధ్యక్షుడు రూప్‌సింగ్
- హుస్నాబాద్‌లో బీఆర్‌టీయూ, అనుబంధ కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనం
- పెద్దఎత్తున హాజరైన కార్మికులు, నాయకులు

సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్)లోని శుభం గార్డెన్స్‌లో ఆదివారం నియోజకవర్గ స్థాయి బీఆర్‌టీయూతో పాటు దాని అనుబంధ సంఘాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వొడితెల మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో కార్మికులు, కర్షకులు, చేతివృత్తుల జీవితాల్లో పెనుమార్పులు వచ్చాయన్నారు. కార్మికులకు బీమా సౌకర్యంతో పాటు ఇతర సంక్షేమ పథకాలన్నీ వర్తించేలా కృషిచేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కార్మికులకు ఉపాధి దొరుకుతున్నదన్నారు. అబద్ధాల కాంగ్రెస్ నాయకుల మాటలు వింటే మళ్లీ పదేండ్లు వెనక్కి పోయి కరువుకు స్వాగతం పలికినట్లేనని, ఈ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

– హుస్నాబాద్, అక్టోబర్ 29




పోతారం(ఎస్)లో కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

# పవర్ ప్లాంట్ నిర్మాణం అబద్ధం

8

- మీ గ్రామాలకు నాదీ భరోసా
- ఝూటాపార్టీలకు ఓట్లు వేసి మోసపోవద్దు
- 24 గంటల విద్యుత్ కావాలా.. మూడు గంటల కరెంట్ కావాలా..
- బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- తొగుట మండలంలో ఎన్నికల ప్రచారం



వెంట్రావుపేటలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి